CAREERINDIA

Total No. of Questions : 58 ]
Total No. of Printed Pages : 4 ]

**Code No. 05**

**June/July, 2010**

# TELUGU

Time : 3 Hours 15 Minutes ] [ Max. Marks : 100

I. ఈ క్రింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యములో సమాధానములు వ్రాయునది : 5 × 1 = 5

1) తిక్కన శైలి ఎట్టిది ?

2) పార్వతి తపస్సు ఎందుకు చేసింది ?

3) శివధనుస్సును విరిచిందెవరు ?

4) స్వాతంత్ర్యాన్ని కాపాడేది ఏది ?

5) 'ఖడ్గ తిక్కన' పాఠ్యభాగం ఎందుండి గ్రహింపబడినది ?

II. ఈ క్రింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యములో సమాధానములు వ్రాయునది : 5 × 1 = 5

6) పావురాలను రక్షించిందెవరు ?

7) రుక్మిణీనాథశాస్త్రి తెచ్చిన ఘోషను ఏది ?

8) ఎలాంటి సన్నివేశాలు మరపుకు రావు ?

9) వేమన వలె కవిత్వాన్ని నిర్వచించిన ఇంగ్లీషు కవి ఎవరు ?

10) రక్తదానం వల్ల ఎయిడ్స్ వస్తుందా ?

III. ఈ క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగము లేకుండా పూరించునది : 1 × 4 = 4

11) అజినాషాఢ ........................... వనాంతంబునన్.

12) స్వాగతమో ........................... సభా ముఖమ్మునన్.

[ Turn over

www.careerindia.com

CAREERINDIA



IV. ఈ క్రింది పద్యములలో *ఒకదానికి* భావము వ్రాయునది : 1 × 5 = 5

13) ద్రోవది బంధురంబయిన క్రొమ్ముడిగ్రమ్మున విడ్చి వెంట్రుకల్
దావల చేత బూని యసి తచ్ఛవిఁబొల్చు మహాభుజంగమో
నావిల సిల్లి వ్రేలగ మనంబున బొంగు విషాద రోషముల్
గావగ లేక బాష్పములు గ్రమ్మగ దిగ్గన లేచి యార్తయై.

14) బారులు తీర్చి భూపతులు బంగరు గద్దెల మీద గూరుచున్నారు
వెలుంగుచుండె నయనమ్ములు ముందొక పెద్ద విల్లు శృం
గార మధూక మాలికను గైకొని జానకి చూచువారి నో
రూరగ తండ్రి ప్రక్క నిలుచున్నది ముద్దుల పెండ్లి కూతురై.

V. ఈ క్రింది వానిలో *రెండింటికి* సమాధానాలు వ్రాయునది : 2 × 4 = 8

15) మాయావటుడు శివుణ్ణి ఏమని నిందించాడు ?

16) భానుమతి కర్ణుల సంభాషణా క్రమాన్ని వ్రాయుము.

17) ఖడ్గ తిక్కనను తల్లి అవమానించిన విధం ఎలాంటిది ?

VI. ఈ క్రింది ప్రశ్నలలో *రెండింటికి* సమాధానములు వ్రాయునది : 2 × 4 = 8

18) పావురాలు వలనుండి తప్పించుకొన్న విధమును వివరించండి ?

19) 'పునశ్చరణ' అంటే ఏమిటి ? దానివలన కలిగే ఫలితాలు ఏమిటి ?

20) 'ఎయిడ్స్' అంటే ఏమిటో వివరించి వ్యాధి లక్షణాలను తెలపండి.

VII. ఈ క్రింది వానిలో *మూడింటికి* సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయునది : 3 × 3 = 9

21) కజ్జీ విక్రమంబు కాల్పనే ?

22) బాధ్యత ఎరుగని స్వేచ్ఛ బానిసత్వ లక్షణము.

23) కవిత్వంలో జీవమనండి, రసమనండి అది ఉంటే చాలదా ?

24) దూరపు కొండలు నునుపు.

25) ఈ యహంకారమే నీ పతనమునకు హేతువగుచున్నది.

26) పులి కడుపున లేడి పిల్ల పుట్టదు.

www.careerindia.com

CAREERINDIA



VIII. ఈ క్రింది వానిలో ఒకదానిని గురించి వ్రాయునది : 1 × 9 = 9

27) నాగమనాయకుని రాజద్రోహము

28) 'విశ్వనాథ విజయం' నాటక నామ ఔచిత్యము

29) శ్రీకృష్ణదేవరాయల పాత్ర చిత్రణ.

IX. ఈ క్రింది వానిలో మూడింటిని విడదీసి సంధి పేరు, సూత్రం వ్రాయునది : 3 × 2 = 6

30) వృకోదరుడు

31) విద్యాలయము

32) అత్యధికము

33) వనౌషధి

34) ధనుర్యాగము

35) వాఙ్మయము

X. ఈ క్రింది వానిలో నాల్గింటికి విగ్రహవాక్యములు వ్రాసి, సమాసములను పేర్కొనునది : 4 × 1 = 4

36) మంచి చెడ్డలు

37) నవగ్రహాలు

38) ముదిగోద

39) గోగణము

40) గద్గద కంఠి

41) యథోచితము

XI. ఈ క్రింది వానిని గణవిభజన చేసి, యతిని గుర్తించి, అది ఏ పద్యపాదమో తెలుపునది : 4

42) రాచవస్త్రాదులెందరో లేచినారు.

XII. ఈ క్రింది వానిలో అలంకారాన్ని వివరించుము : 4

43) సీత ముఖం చంద్రబింబంవలె మనోహరంగా ఉంది.

XIII. ఈ క్రింది వానిలో ఒకదానిని గురించి వ్రాయునది : 1 × 9 = 9

44) ప్రసార మాధ్యమాలు

45) విద్యార్థులు - రాజకీయాలు

46) జనాభ సమస్య



www.careerindia.com

CAREERINDIA



XIV. 47) ఈ క్రిందివానిని సంక్షిప్తీకరించండి : 5

సాధారణంగా, పని పాటలు ముగిసిన తరువాత ఏ వెన్నెల బయటనో పెద్దలూ పిన్నలూ చేరుకొంటారు. మంట దగ్గర చలి కాచుకొంటూ ఉండవచ్చు. వెన్నెలలో పైర గాలి పీల్చుకొంటూనూ ఉండవచ్చు. విశ్రాంతిగా పొద్దు పుచ్చడంకోసమో, కొద్ది సేపు ఉల్లాసంకోసమో, ఎక్కడో అక్కడ ముచ్చటలాడుకొంటూ కథలు చెప్పు కోవడమన్నది ప్రతి దేశంలోనూ ఉన్నది. అనాదిగా వస్తున్నది. తరతరాలుగా సాగుతున్నది. చర్విత చర్వణమైన కథను కూడా ఒక్కొక్కరూ ఒక్కొక్క తీరుగా చెబుతారు. ఒక్కొక్క నేర్పు చూపిస్తారు. ఒక సారి ఒక తీరుగా చెప్పినది మరొక సారికి మారిపోతూ ఉండవచ్చు. ఉన్న అంశాలు కొన్ని పోవచ్చు. లేనివి కొన్ని పుట్టవచ్చు. చిలవలూ పలువలూ బయలుదేరవచ్చు. కథకుడు చెప్పిందే కథ.

XV. 48) ఈ క్రింది విషయమును తెలుగునకు అనువదించునది : 5

By making use of this new technology we are now in a position to meet the demand for education. Distance education or open education system should not be viewed as a rival to the conventional educational system. They are not separate and distinct activities. But rather as a part of larger activity which we call education.

XVI. ఈ క్రింది వానిలో *రెండు* సామెతలను వివరించి వ్రాయునది : 2 × 3 = 6

49) అడగందే అమ్మయినా పెట్టదు

50) తిన్న యింటి వాసాలు లెక్కబెట్టినట్లు

51) ఇంట గెలిచి రచ్చ గెలవ మన్నట్లు

52) పొరుగింటి పుల్లకూర రుచి.

XVII. ఈ క్రింది వానిలో *నాల్గింటికి* వ్యతిరేక పదాలు వ్రాయునది : 4 × 1 = 4

53) పుణ్యం

54) మంచి

55) ఉత్సాహము

56) ధనికుడు

57) ఉపకారం

58) వివేకము

www.careerindia.com